**Set - II**

# వార్షిక పరీక్ష ఏప్రిల్ 2011

తరగతి : 8 విషయము : జీవశాస్త్రము

మాధ్యమం : తెలుగు మొత్తం మార్కులు: 50 సమయం : గం. 2.30 ని.

==========================================================

## Part-A

**Time : 2.00 Hrs** **Marks-35**

**I** విషయావగాహన 5 x 2 = 10

ఈ కింది ప్రశ్నలలో ఏవేని ఐదింటికి జవాబులు రాయండి.

1. "హోమోసెపియన్" అనునది మానవుని శాస్త్రీయనామం, ఇలా శాస్త్రీయనామం నిర్ణయించుటలో అవలంభించే విధానం ఏమిటి? వివరించండి
2. జలుబు వైరస్ వల్ల వచ్చేవ్యాధి ఇలా వైరస్ ద్వారా వ్యాపించే ఒక వ్యాధిని గురించి వివరించండి
3. మానవునికి ఉపయోగపడే మూడు ఔషధమొక్కలను గురించి తెలపండి.
4. "లక్కకీటకం" (కెర్రియోలాక్ లేక లాసిఫర్ లాక్) నుండి తయారయ్యే లక్క ఆర్థిక ప్రాముఖ్యతను తెలియజేయండి.
5. మనం ఆహారం పదార్థాలను నోట్లో పెట్టుకోగానే రుచి తెలుస్తుంది. దీనికి కారణాలైన వాటిని గురించి తెలపండి.
6. చేపలు చెడిపోకుండా నిల్వచేయడానికి అవలంభించే పద్ధతులు రాయండి.

**II** ప్రయోగ నైపుణ్యాలు / క్షేత్రప్రయోగాలు 2 x 5 = 10

7. వేరుశెనగ/ చిక్కుడు, గడ్డిమొక్కలు వేర్లను తీసుకోండి. వేరు నిర్మాణాలను పరిశీలించండి. మీరు గమనించిన అంశాలను రాయండి.
8. పక్షిఈక, పెన్ను, సూది, చేతిగుడ్డ ఇలా మీకు అందుబాటులో ఉండే ఏవైనా రెండు వస్తువులు తీసుకోండి. శరీరం మీద వివిధ భాగాలపై తాకించండి. ఎక్కడెక్కడ స్పర్శజ్ఞానం ఎక్కువగా ఉందో పట్టిక రాయండి.

## III బొమ్మలు గీసి భాగాలు గుర్తించుట / వివరించుట 2 x 5 = 10

9. పేరమీసియం బొమ్మగీయండి. దీనిలో ఉండే శైలికలు ఎందుకు ఉపయోగపడతాయో రాయండి.
10. రక్తపటలం, దృక్ నాడి, అంధచుక్క మొదలైన భాగాలున్న జ్ఞానేంద్రియం బొమ్మగీయండి. భాగాలు గుర్తించండి.

## IV తులనాత్మక, విమర్శనాత్మక ప్రశ్నలు / సమాధానములు 5 x 1 = 5

ఈ క్రింది ప్రశ్నలన్నింటికి జవాబులు రాయండి.

11. సాగుమొక్కలు అడవులలో ఉండే మొక్కలను ఎందుకు పోలిఉండవు
12. శీతల పరిస్థితులలో చర్మం శరీర ఉష్ణోగ్రతని ఎలా క్రమబద్ధం చేస్తుంది?
13. "ఆపరేషన్ ఫ్లడ్" కార్యక్రమం ఆవశ్యకతపై ఒక ఆలోచనాత్మక ప్రశ్నలు తయారుచేయండి.
14. తరగతి గదుల్లో అంటువ్యాధులు త్వరితంగా వ్యాపిస్తాయి ఎందుకు?
15. ఆహార పదార్థాల నిలువ - పరిరక్షణపై ఒక ప్రశ్నను తయారుచేయండి.

*****